కర్నూలు | నంద్యాల
వార్త
23 జూలై 2026 గురువారం పేజీలు 4

శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు, జులై22, ప్రభాతవార్త
లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

25న ముఖ్యమంత్రి చేతుల మీదుగా..
సంజీవని కార్యక్రమానికి శ్రీకారం

- ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

ఆస్పరి, జూలై 22, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకై ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంజీవని కార్యక్రమాన్ని ఈ నెల 25న ఆస్పరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తో కలిసి హెలిప్యాడ్, బహిరంగ సభా వేదిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పార్కింగ స్థలాలు, తాగునీటి ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ తదితర ఏర్పాట్లను పరిశీలించి సంభంధిత అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు సి.ఎం.పర్యటనలో భాగంగా ముందుగా ఆస్పరి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంధర్శించి అక్కడ అంధిస్తున్న వైద్య సేవలను పరిలీలిస్తారని, అనంతరం స్ంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజావేదికలో పాల్గొని పార్టీ క్యాడర్ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల నమోదు విధానం, వైద్య సేవల నిర్వహణ, వైద్యుల కన్సల్టేసన్, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సి.ఎం.స్వయంగా పరిశీలించనున్నట్లు ఆమె తెలిపారు. గర్భిణీలు వారి కుటుంబ సభ్యులతో సి.ఎం.మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలను తెలుసుకుంటారని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఆరోగ్య పథకం కార్యక్రమాన్ని సి.ఎం.ప్రారంభి చనున్నట్లు తెలిపారు. ఈ మోబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు అవసరమైన పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటరామయ్య, పత్తికొండ ఆర్డీఓ ఓబులేషు. కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కామేశ్వరప్రసాద్, తహసిల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంపిడివో గీతావాణి, డాక్టర్.రఘురామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే.. ప్రభుత్వ లక్ష్యం..!

: విద్యతో పాటు భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : మంత్రి ఫరూక్
: క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి జిల్లా కలెక్టర్

నంద్యాల, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, భద్రత, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వసతి గృహ విద్యార్థినులకు విద్యా, నిత్యావసర సామగ్రి పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని విద్యార్థినులకు డ్రెస్ మెటీరియల్, కార్పెట్లు, టాయిలెట్ కిట్లు, స్వెటర్లు, షూస్, నైట్ డ్రస్సులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో విద్యార్థుల భోజన నిధులను 10 శాతం పెంచి నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. హాస్టళ్లలో చిక్కీలు, కోడిగుడ్లు, నిర్ణీత మెనూ ప్రకారం...

2లో

నిరుద్యోగులకు శుభవార్త..

: ఆగస్టు 18న ఓర్వకల్లులో.. డ్రోన్స్ నేషనల్ కాన్ఫరెన్స్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పిన మంత్రి బిసి

కర్నూలు సీటీ జూలై 22 ప్రభాతవార్త :
కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్స్ నేషనల్ రౌండ్‌టేబుల్ సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి జనార్దన్‌రెడ్డి తెలిపారు. పౌర విమానయాన శాఖ నిర్ణయం మేరకు ఆగస్టు 18న ఈ కార్యక్రమం జరగనుందని, దీనికి 30కి పైగా డ్రోన్ కంపెనీలను ఆహ్వానించినట్లు చెప్పారు. ఓర్వకల్లులో దేశంలోనే తొలి డ్రోన్ సిటీ రూపుదిద్దుకుంటోందని మంత్రి వెల్లడించారు. ఇక్కడ ప్రపంచంలోనే అతిపెద్ద డ్రోన్ టెస్టింగ్ సదుపాయం త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ఈ రంగంలో దాదాపు 40 వేల ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, జులై22, ప్రభాతవార్త :
లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారిక (జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

కర్నూల్ హాస్పిటల్ జూలై22 ప్రభాతవార్త :
కర్నూలు నగరానికి చెందిన ఇద్దరికి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అందజేశారు. కప్పల్ నగర్ కు చెందిన లక్ష్మీ కారుణ్యకు రూ.2 లక్షలు, కల్లా వీధికి చెందిన షేక్ చాంద్ బాషకు రూ.1,01,800 ల చెక్కులు అందించారు. ఆపద సమయంలో సహాయం చేసినందుకు మంత్రి టీజీ భరత్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీశైలం మల్లన్నక్షేత్రం.. హుండి లెక్కింపు

శ్రీశైలంప్రాజెక్టు, జులై22, ప్రభాతవార్త :
శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు బుదువారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,06,97,110/-ల నగదు రాబడిగా లబించింది. కాగా ఈ హుండీల రాబాడిని భక్తులు గత 30 రోజుల్లో సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 91గ్రాముల 300 మిల్లిగ్రాముల బంగారం, 3కేజీల 160 గ్రాముల వెండి లబించాయి. అదేవిధంగా 1353-యుఎస్ఏ డాలర్లు, 200-యుఏఈ దిర్హమ్స్, 4-సింగపూర్ డాలర్లు, 120-ఇంగ్లాడు పౌండ్స్, 272-మలేషియా రింగిట్స్, 10-యూరోస్, 5-కెనాడా డాలర్లు, 50-సౌత్ ఆఫ్రికా రాండ్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈహుండీల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఈవో ఎం.శ్రీనివాసరావు, డిఈఓ చంద్రశేఖర్, ధర్మకర్తల మండలి సభ్యులు, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్ష కులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత..!

: కర్నూల్లో పికిల్ బాల్ కోర్ట్ ప్రారంభించిన మంత్రి టీజీ భరత్..
: రూ.2.5 కోట్లతో అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధి

కర్నూలు స్పోర్ట్స్ జులై 22 ప్రభాతవార్త :
రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన పికిల్ బాల్ కోర్ట్‌ను మంత్రి టీజీ భరత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ అవుట్ డోర్ స్టేడియంలో రూ.2.5 కోట్లతో సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కర్నూల్లో క్రీడాకారుల కోసం ప్రపంచస్థాయి ప్రమాణాలతో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవుట్ డోర్ స్టేడియంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చి స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక ఎస్టిబిసి కళాశాల మైదానంలో ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రజలు కూడా మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీవో భూపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కోసం కర్నూలులో.. ఎంపీఈఓల గర్జన

: 12 ఏళ్ల సేవలకు గుర్తింపు కావాలి
: కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా
: జేఏసీ, ఏపీ ఎన్జీవో సంఘాల సంపూర్ణ మద్దతు
: జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం

కర్నూలు సీటీ, జూలై 22 ప్రభాతవార్త :
వ్యవసాయ రంగానికి క్షేత్రస్థాయిలో సేవలందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (ఎంపీఈఓలు) తమ ఉద్యోగ భద్రత కోసం కర్నూలులో బుధవారం భారీ ఆందోళన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీఈఓలు పెద్ద సంఖ్యలో హాజరై తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గళమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ వరకు కొనసాగగా, ఎంపీఈఓలు నినాదాలతో నగరాన్ని మార్మోగించారు. ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించి ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, పదోన్నతి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీఈఓల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బసవరాజు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయ సలహాలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నప్పటికీ తమకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం విచారకరమన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, పంటల నిర్వహణ, ఎరువుల వినియోగం, ప్రభుత్వ సబ్సిడీలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎంపీఈఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామీణ వ్యవసాయ వ్యవస్థకు వెన్నెముకలా పనిచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అందుతున్న వేతనాలు కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనడంతో పాటు కుటుంబ సభ్యులు కూడా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎంపీఈఓలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు తగిన వేతనాలు, పదోన్నతులు, సేవా సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమానికి జేఏసీ, ఎన్జీవో సంఘాల అండ ఎంపీఈఓల ఉద్యమానికి ఏపీ జేఏసీ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ ధర్నాలో ఏపీ జేఏసీ చైర్మన్ కామ్రేడ్ వి. జవహర్‌లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి. కాశన్న, ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు కామ్రేడ్ మద్దిలేటి, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివారెడ్డి, ఆర్.వి. రమణ, నాగకిషోర్, నగర కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి, నాగరాజు, శ్రీరాములు, వ్యవసాయ శాఖ ఉద్యోగుల..

కరాటేలో.. గిన్నిస్ వరల్డ్ రికార్డు

కర్నూలు స్పోర్ట్స్ జులై 22 ప్రభాతవార్త :
కర్నూలు కు చెందిన ఐదు మంది కరాటే క్రీడాకారులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. గాయత్రీ ఎస్టేట్ లోని గురుదత్త పాలిక్లినిక్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన చిన్నారులను డాక్టర్. శంకర్ శర్మ ప్రత్యేకంగా సన్మానించారు. ఈసందర్భంగా శంకర్ శర్మ మాట్లాడుతూ కర్నూలు కు చెందిన క్రీడాకారులు బీ. మహావీర్, బహద్దూర్, సాయి శ్రీ, ముక్తేశ్వర్, లక్ష్మీ కేశవ్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ రికార్డు కోసం కృషి చేస్తుంటారని అలాంటిది చిన్న తనంలోనే వీరు సాధించడం కర్నూలు జిల్లాకే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డు పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5వేల మంది క్రీడాకారులు పాల్గొంటే అందులో 12 వందల మంది ఏకదాటిగా 20 నిమిషాల పాటు కరాటే చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. అందులో కర్నూలు క్రీడాకారులు ఉండడం సంతోషం గా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్ బహద్దూర్ పాల్గొన్నారు.

02 page 6_02 page 6.qxd 22-07-2026 PM 10:34 Page 1

హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తే సహించం

: ఇతర మతస్తులను ఆహ్వానించిన వారిపై చర్యలు తీసుకుంటాం
ఆలయ డిప్యూటీ కమిషనర్

కౌతాళం, జూలై 22, ప్రభాతవార్త:
కౌతాళం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన శ్రావణమాస ఉత్సవాల సమన్వయ సమావేశానికి ఇతర మతస్తులను ఆహ్వానించడంపై హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై ఉరుకుంద క్షేత్రంలో నిరసన వ్యక్తం చేసి, ఆలయ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ, ఇంతకాలం ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది శ్రావణమాస ఉత్సవాల సమన్వయ సమావేశానికి ఇతర మతస్తులను ఎందుకు ఆహ్వానించారని ప్రశ్నించారు. హిందూ భక్తుల

మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి కారణమైన వారెవరో విచారణ జరిపి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆలయానికి సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవాల సమన్వయ సమావేశాలకు ఇతర మతస్తులను ఆహ్వానించడంలో ఎవరి ప్రమేయం ఉందో అధికారులు స్పష్టంగా వెల్లడించాలని కోరారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, ఇతర మతస్తులను ఆహ్వానించడానికి కారణమైన అధికారులైనా, సిబ్బందైనా బాధ్యులుగా తేలితే వారిపై చర్యలు తీసుకుంటారా? లేదా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆలయ డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ, ఇతర మతస్తులను ఆహ్వానించిన విషయం తనకు తెలియదని తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఆహ్వానం ఇవ్వడానికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఈ హామీ మేరకు అధికారులు నిజంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక ఈ వ్యవహారం కూడా హామీలకే పరిమితం అవుతుందా? అనే ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి.

గ్యాస్ ఏజెన్సీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి

ఎమ్మిగనూరు టౌన్,జూలై 22,ప్రభాతవార్త: గ్యాస్ ఏజెన్సీల్లో పనిచేస్తున్న డెలివరీ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేసి, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బి. రాముడు, పట్టణ నాయకుడు బి. గోపాల్ డిమాండ్ చేశారు.బుధవారం ఎమ్మిగనూరులో గ్యాస్ డెలివరీ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌పీ, ఇండియన్, భారత్ గ్యాస్ కంపెనీల పరిధిలో పనిచేస్తున్న డెలివరీ కార్మికులు ఇప్పటికీ కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ చేపట్టిన సర్వేలో వెల్లడైందన్నారు.ప్రస్తుతం కార్మికులకు నెలకు కేవలం రూ.6 వేల నుంచి రూ.11 వేల వరకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని, రోజుకు 10 నుంచి 12 గంటలు పనిచేయిస్తున్నప్పటికీ బోనస్, గ్రాచ్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ, చెల్లింపు సెలవులు, సెల్‌ఫోన్, రీచార్జ్ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని కార్మికుల తమ సమస్యలను వివరించారు.ప్రజలకు సకాలంలో వంటగ్యాస్‌ను అందిస్తున్న డెలివరీ కార్మికుల సేవలను గుర్తించి, ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసి నెలకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయడంతో పాటు అన్ని కార్మిక సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.గ్యాస్ డెలివరీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో గ్యాస్ డెలివరీ కార్మికులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

నూతన సబ్ ట్రెజరీ అధికారి బాధ్యతలు చేపట్టారు.

: పాత సబ్ ట్రెజరీ అధికారాలు ప్రమోషన్..

పత్తికొండ జూలై 22 ప్రభాతవార్త : పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో ఖజానా కార్యాలయంలో ఇద్దరు అధికారులకు ఘనంగా సత్కరించారు తాలూకా ఏపీఎన్జీవో సంఘం స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం నందు పనిచేయుచున్న ఎస్ టి ఓ ఉమా దేవి ప్రమోషన్ పైన ఏటిఓ గా కర్నూల్ నందు జాయిన్ అయిన సందర్భంగా స్థానిక ఏపీ ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కార్యాలయంలో సన్మానించడం జరిగినది కొత్తగా వచ్చినఎస్ టి ఓ గా మురళి జాయిన్ అయిన సందర్భంగా ఆయనను కూడా ఏపీ ఎన్జీవో పక్షాన మరియు ఆఫీసు పక్షాన కూడా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం లో కార్యాలయ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రాజేష్ బాలకృష్ణ భాస్కరు సిబ్బంది కూడా ఆమెన్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం లో ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షుడు సాయిబాబా వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణమెడికల్ రమేష్ రంగనాథ వీరేష్ ప్రకాష్ వరలక్ష్మిఆర్టీసీ ఎంప్లాయిస్ కూడా ఇందులో పాల్గొన్నట్లు వారు తెలియజేశారు

ఉద్యోగ భద్రత కోసం కర్నూలులో.. ఎంపీఈఓల గర్జన

(మొదటి పేజీ తరువాయి) :
సర్వీస్ సంఘం జిల్లా కార్యదర్శి మహేంద్రబాబు, ఉపాధ్యక్షుడు యసనుల్లా, ఏఈఓ సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వి. జవహర్‌లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సి. కాశన్న మాట్లాడుతూ ఎంపీఈఓల న్యాయమైన డిమాండ్లకు జేఏసీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమస్యను రాష్ట్ర జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రూ.5 వేల ఆర్థిక సహాయం – వినతిపత్రం సమర్ప ణఎంపీఈఓల రాష్ట్ర సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతుగా వ్యవసాయ శాఖ ఉద్యోగుల సర్వీస్ సంఘం తరఫున రూ.5 వేల చెక్కును జేఏసీ చైర్మన్ చేతుల మీదుగా ఎంపీఈఓల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బసవరాజుకు అందజేశారు. అనంతరం ఎంపీఈఓల సమస్యల పరిష్కారానికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు సమర్పించారు. ఉద్యోగ భద్రత కోసం ఎంపీఈఓలు చేపట్టిన ఈ ఉద్యమం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఎంపీఈఓలు కోరుతున్నారు.

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

– విద్యార్థి యువజన సంఘాలు

ఆదోనిలీగల్, జూలై 22, ప్రభాతవార్త:
కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్‌ను అంధకారంలోకి కేంద్ర ప్రభుత్వం నెట్టి ప్రశ్నించే వారిపైనా నిరంకుశ పద్ధతిలో నిర్బంధాన్ని విధిస్తుందన్నారు. ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించి తీవ్ర గాయాలపాలయ్యేలా ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేసిన తప్పుకు జవాబుదారీగా ఉండాలని ప్రశ్నిస్తే క్రూరంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. పోలీసుల దాడిలో ప్రస్తుతం ఒక విద్యార్థిని చావుబతుకుల మధ్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక్క నమిషం కూడా విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ ఉండకూడదని హెచ్చరించారు. ఢిల్లీ లోక్ భవన్, విద్యాసంస్థల బంద్ అందరూ కలిసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి దస్తగిరి, పీడీయూఎస్ జిల్లా అధ్యక్షుడు అఖండ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, పీడీఎస్ ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వీరేష్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఉమేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేశులు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర , నాయకులు లోకేష్, రవి, అలీ, డీవైఎఫ్ఐ పట్టణాధ్యక్షులు మోహన్, పీడీఎస్‌వో పట్టణ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

పంటల బీమా చేసుకోండి

చాగలమర్రి జూలై 22 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్లో ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలని ఏవో రంగనేతాజీ తెలియజేశారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట బీమా పథకం రెండు విధాలుగా వాతావరణ ఆధారిత బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద అమలు చేయడం జరుగుతుందన్నారు. వాతావరణ ఆధారిత బీమా కింద పత్తి, అరటి, వేరుశనగ పంటలు, పీఎంఎఫ్బీఐ కింద మొక్కజొన్న, మినుము, జొన్న, ఆముదం, సజ్జలు, కంది, ఉల్లి, వరి పంటలను నమోదు చేయడం జరుగుతుందని వివరించాడు. బీమా కొరకు ఈనెల 30వ తేదీ లోపు రైతులు ఎప్రీమియం చెల్లించేందుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగుచేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులుపాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నీటి ముంపు భాధితుల సమస్య పరిష్కారించాలి

నందికొట్కూరు,జూలై 22,ప్రభాతవార్త:
శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కొరకు తమ యావదాస్తిని వదులు కొని ఉపాదిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నీటి ముంపు భాదితుల సమస్యను వెంటనే పరిష్కారించాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గత 119 రోజులుగా పాలకులు ఇచ్చిన హామీ మేరకు తమకు 98 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు వారికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రావు, ఏఐసిసిటియు రాష్ట్ర కార్యదర్శి ఉదయ్‌కిరణ్, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు బుధవారం సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు నీటి ముంపు భాధితులను ఆదకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, 119 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కనీసం వారిని నాయకులు కలువక పోవడం దారుణమని, ఇది ప్రభుత్వం మొండి వేఖరిని సూచిస్తున్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ విషయాన్ని మా పార్టీ తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాన్ దృష్టికి తీసుకుపోతాయని, నీటి ముంపు భాధితులు పిట్టల్లా రాలిపోతున్న నాయకులు స్పంధించక పోవడం మంచిదికాదని ముంపు భాదితుల తరుపున తాము పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి ముంపు భాధితుల సంఘం నాయకులు జయన్న, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మునిస్వామి, ఐ.సా.రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, జిల్లా నాయకులు, స్తానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

24న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నందికొట్కూరు,జూలై 22,ప్రభాతవార్త:
ఈ నెల 24న వామపక్షాల విద్యార్థి సంఘాలు సంయుక్తంగా చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు, ఎస్.ఎఫ్.ఐ,ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఏఐఎస్ఎ, ఏఐఎఫ్‌డిఎస్, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. బుదవారం జరిగిన సమావేశంలో నాయకులు ఆది, బాలరమేష్, హరివర్ధన్, నాగార్జున, వెంకటేశ్వర్లు మాట్లాడుతు నీట్ పేపర్ లీక్ ప్రధాన కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ కావడం వలన 18 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారని, వారి కుటుంబాలపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని దీనిపై వెంటనే మంత్రి రాజీనామా చేయాలన్నారు. కావున 24న తలపెట్టిన బండ్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చాగలమర్రి, జూలై 22 , ప్రభాతవార్త: మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జడ్పీ బాలికల ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శివ లక్ష్మి తెలియజేశారు. స్థానిక పాఠశాలలో ఎకో క్లబ్ అనే విద్యార్థి ఆధారిత సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయిని వివరించారు. అందులో భాగంగా బుధవారం విద్యార్థినులచే పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలు నిర్మించడం, వర్మీకంపోస్టు ఎరువు తయారీ, స్వచ్ఛతా కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సంద్యారాణి,కేశమ్మ, పీడీ భారతి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తున్నాం

: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్బాషా

వెల్దుర్తి,జులై 22, ప్రభాతవార్త :

న్యూఢిల్లీలో ఎఐసిసి (ఏఐసీసీ) నేతలు,రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థుల పై పోలీసుల దాడి హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపేందుకు హక్కు లేదా అన్నారు. విద్యార్థులు తమకు విద్య కావాలని కోరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తల్లుల పాలాభిషేకం

వెల్దుర్తి జులై 22 ప్రభాతవార్త :
ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న జన నాయకులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని జిల్లా టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో తల్లికి వందనం పథకం ద్వారా అందిన ఆర్థిక సహాయానికి మా కుటుంబం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని విద్యార్థులు తల్లులు బుధవారం అన్నారు.ఈ ఆర్థిక సహాయం మా పిల్లల చదువుకు ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం, తల్లుల కష్టాన్ని గుర్తించి ఈ పథకాన్ని తీసుకురావడం అభినందనీయం. ఈ డబ్బును పిల్లల విద్య, పుస్తకాలు, ఫీజులు మరియు వారి భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకుంటామన్నారు .ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటూ, మరోసారి ముఖ్యమంత్రికి ఈ పథకం అమలుకు కృషి చేసిన అందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే.. ప్రభుత్వ లక్ష్యం..!

(మొదటి పేజీ తరువాయి) :
ఆహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. యూనిఫాంలు, దుప్పట్లు, తువాళ్లు, షూస్, నైట్ డ్రస్సులు, ఇతర అవసరమైన వస్తువులతో పాటు అన్ని సంక్షేమ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి తర్వాత వసతి, రవాణా సౌకర్యాల లేమితో చదువు మానేసే పరిస్థితులు లేకుండా ప్రభుత్వం హాస్టళ్లను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థినులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేసి స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని మంత్రి పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు డీఎస్సీతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలకు సిద్ధం కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేసేలా క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులు, పౌష్టికాహారం, విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. హాస్టల్ జీవితం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పరస్పర సహకార భావం, పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో రాణించాలని, పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ తర్వాత చదువు మానేయకుండా డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ వరకు విద్యను కొనసాగించాలని సూచించారు.వచ్చే ఏడాది రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతిభా అవార్డులు సాధించాలనే లక్ష్యంతో కృషి చేయాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, క్రీడలు, వక్తృత్వం, వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. భయాన్ని విడిచిపెట్టి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకుని, కెరీర్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. సమాజానికి సేవ చేయాలంటే ముందుగా వ్యక్తిగతంగా విజయం సాధించాలని సూచిస్తూ, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివారెడ్డి, వివిధ సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

చాగలమర్రి , జులై 22 ప్రభాతవార్త:
మండలం లోని నేలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ శేషశయనారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మద్యాహ్న బోజన పథకం సక్రమంగా మెనూ ప్రకారంగా అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మురళిమోహన్‌రెడ్డి,ఉపాధ్యాయురాలు ఉషారాణి పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న నీలకంఠారెడ్డి దంపతులు

మంత్రాలయం, జూలై 22, ప్రభాతవార్త;
మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన నీలకంఠారెడ్డి, చరణమ్మ దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని నిరూపించారు. తమ కుమారుడి జ్ఞాపకార్థం ప్రత్యేక

కార్యక్రమం నిర్వహించి ఎక్కువ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక నగదును అందజేశారు. ఇందులో మొదటి స్థానం సాధించిన షేక్ ఉమే ఐమాన్‌కు రూ.5 వేలు, రెండో స్థానం పొందిన బోయ నాగవేణికి రూ.3 వేలు, కురువ కార్తీక్‌కు నగదు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు నీలకంఠారెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు కుమారుడు లేకపోయినా విద్యార్థుల్లోనే కుమారుడిని చూసుకుంటామని నీలకంఠారెడ్డి తెలిపారు.

03 page 6_03 page 6.qxd 22-07-2026 PM 10:35 Page 1

పిజిఆర్‌యస్ ఫీడ్ బ్యాక్ క్యుఆర్‌తో సేవలు నాణ్యతకు కొత్త ఊతం

: ప్రతి పిజిఆర్‌యస్ కార్యాలయంలో ఫీడ్ బ్యాక్ క్యుఆర్ కోడ్ ఏర్పాట్లు

నంద్యాల, జులై 22,ప్రభాతవార్తప్రతినిధి :

ప్రజల సమస్యలను పారదర్శకంగా వేగవంతముగా సమర్ధవంతముగా పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్సు రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్‌యస్) ను మరింత ప్రజా కేంద్రీకృతంగా తీర్చిదిద్దే దిశగా పిజిఆర్‌యస్ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యుఆర్ కోడ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించి వాటి ఆదారంగా సేవల నాన్యతను మరింత మెరుగుపరచడమే ఈకార్యక్రమం ప్రదాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లా డివిజన్ మండల స్థాయిలో పిజిఆర్‌యస్ ఫీడ్బ్యాక్ క్యుఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టరేట్ రెవెన్యు డివిజన్ కార్యాలయాలు మున్సపల్ కార్యాలయాలు అలాగే పిజిఆర్‌యస్ సేవలు అందించే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈబోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టరు వెల్లడించారు. ప్రతి శాఖ అదికారి తమ కార్యాలయాల ప్రదాన ప్రవేషద్వారం వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో పిజిఆర్‌యస్ ఫీడ్‌బ్యాక్ కోడ్ బోర్డులను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఈక్యుఆర్ కోడ్ వినియోగముపై అదికారులు సిబ్బంది అవగాహణ కల్పించి వారి సమస్య పరిష్కారమైన వెంటనే మొబైల్ పోన్ ద్వారా క్యుఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ నమోదు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టరు సూచించారు. అదే విదముగా ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ బోర్డులు ఎల్లప్పుడు స్పష్టంగా కనిపించేలా సక్రమంగ నిర్వహించేలా సంబందిత శాఖాదికారులు ప్రత్యేక శ్రర్ద వహించాలని అదేశించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించడము ద్వారా ప్రభుత్వ సేవల నాన్యతను నిరంతరం మెరుగుపరచడముతో పాటు అదికారుల పనితీరును మరింత సమర్ధవంతముగా సమీక్షించేందుకు ఈ వ్యవస్థదోహదపడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్‌యస్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పై విస్తృత ప్రచారము నిర్వహించాలని సంబందిత అదికారులను అదేశించారు. ప్రజల నుండి అందే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వ సేవల నాణ్యత పెంపునకు సమర్ధవంతముంగా వినియోస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు.

ప్రజలకు విజ్ఞప్తి : పిజిఆర్‌యస్ ద్వారా మీ సమస్య పరిస్కారమైన అనంతరము కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిజిఆర్‌యస్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ అభిప్రాయాన్ని నమోదు

చేయండిమీ ఫీడ్‌బ్యాక్ ప్రభుత్వ సేవలను మరింత ప్రజా సానుకూలంగా పారదర్శకంగా జవాబుదారీతనంతో అందించేందుకు పాత్ర పోషిస్తుంది. జిల్లా డివిజన్ మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించే ప్రతి పౌరుడు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను.ప్రజల బాగస్వామ్యంతో ప్రజా పిర్యాదుల పరిస్కార వ్యవస్థను మరింత బలోపేతము చేసి ప్రభుత్వ సేవల నాణ్యతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లెందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టరు పిలుపు నిచ్చారు.

అంగన్వాడి కేంద్రాలకు వంట సామాగ్రి

ప్యాపిలి జూలై 22 ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాలలో ఉన్న 80 అంగన్వాడీ కేంద్రాలకు బుధవారం ఏడబ్ల్యుటిఎస్ ఇండక్షన్ స్టవ్ లు, గిన్నెలు వంట సామాన్లను సిడిపిఓ శంషాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లోని పిల్లలకు అవసరమైన వంటలు చేయడం కోసం కావలసిన సామాగ్రిని అందించినట్లు పేర్కొన్నారు. వంటలు చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సామాగ్రిని ప్రభుత్వం అందించడం ఆనందంగా ఉందని అంగన్వాడీల సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, దేవకృప, లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

బాల్యవివాహాలు చేయ్యడం చట్టరీత్యా నేరం

చిప్పగిరి, జూలై 22 ప్రభాతవార్త:

బాల్య వివాహాలు చేయ్యడం చట్టరీత్యా నేరమని, ఎవరైనాఈవ్‌టీజింగ్ కు పాల్పడిన శాఖా పరమైన చర్యలు తప్పవు అని చిప్పగిరి ఎస్సై సివి.నరసింహులు హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థిని,బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు,దాడులు,సైబర్ మోసాలు, ఐవీఆర్ఎస్ కాల్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సివి.నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహాలను చేసినా,ప్రోత్సహించిన(1098) టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.ఈవ్‌టీజింగ్ (మహిళలను వేధించడం),మహిళలపై నేరాలు జరిగినప్పుడు ధైర్యంగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని,ఒకవేళ ఆపదలో ఉంటే 100 డయల్ చేయాలని సూచించారు.ప్రస్తుత కాలంలో ఎక్కువ శాతం సైబర్ నేరాలు ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా జరుగుతున్నాయని గుర్తు తెలియని వ్యక్తులు మీ సమాచారం అడిగితే ఓటీపీలు సమాచారాన్ని ఎవరు చెప్పరాదన్నారు.అవసరమైతే అనుమానం కలిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ నందు (1930) సమాచారం అందించాలని చెప్పారు.

25న ఆస్పరిలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

– తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి

హొళగుంద, జూలై 22, ప్రభాతవార్త; ఈనెల 25వ తేదీన ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలకేంద్రంలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎల్ఎల్‌సీ గెస్ట్‌హౌస్‌లో టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో టీడీపీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఈనెల 25న ఆస్పరిలో జరిగే ముఖ్యమంత్రి సభకు హొళగుంద మండలం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలను సమీకరించడం, గ్రామాలవారీగా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభను చరిత్రాత్మకంగా నిలిపేందుకు మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అబ్దుల్ సుభాన్, రైస్‌మిల్ మురళి, పంపాపతి, దిడ్డి వెంకటేష్, దుర్గప్ప, సమ్మతగేరి సీతయ్య, గాదిలింగ, జిల్లా, మండల, గ్రామ కమిటీ నాయకులు, దేవాలయ కమిటీ ప్రతినిధులు, బూత్ ఇన్‌చార్జిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విచారణ చేపట్టిన జిల్లా వ్యవసాయ అధికారులు

హొళగుంద, జూలై 22, ప్రభాతవార్త;

మండలంలోని నెరణికి, లింగంపల్లి గ్రామాల్లో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులో వీఏఏలుగా పనిచేస్తున్న ఆర్.పరమేష్‌నాయక్, ఎన్.బల్దేవ్‌నాయక్‌లు నెరణికి, కొత్తపేట, నెరణికితండాకు చెందిన రైతులకు ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు ఇస్తామని చెప్పి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేశారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయంపై కర్నూలు డీఏఓ కార్యాలయంలో పనిచేస్తున్న అగ్రోనమి ఏడీఏ డి.రాజశేఖర్, ఆలూరు ఏడీఏ చెంగల్‌రాయుడు, హొళగుంద ఏఓ ఆనంద్‌లతో కలిసి బుధవారం గ్రామాల రైతులతో సమావేశమై విచారణ చేపట్టారు. నెరణికితండా, నెరణికి, కొత్తపేటలోని డబ్బులు ఇచ్చి మోసపోయిన రైతులను విచారణ చేసి, నివేదికను జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారికి పంపుతామని అగ్రోనమి ఏడీఏ డి.రాజశేఖర్ తెలిపారు. ఇకపై రైతులు ఎవరూ మోసపోకూడదని, ముందస్తుగా డబ్బులు చెల్లించవద్దని సూచించారు. రైతులకు న్యాయం చేసేలా చూస్తామన్నారు.

డిజిటల్ సేవల్లో అన్ని బ్యాంకు దీటుగా.. కోవెలకుంట్ల కోఆపరేటివ్ బ్యాంకు

కోవెలకుంట్ల, జులై 22,ప్రభాతవార్త :

ఖాతాదారులప్రోత్సాహముతో కోవెలకుంట్ల కో అపరేటివ్ బ్యాంకు అన్ని జాతీయల బ్యాంకు ఏ మాత్రము తీసి పోకుండా ఖాతాదారులకు సేవలు అందిస్తు డిజిటల్ రంగము దూసుకుపోతుందని బ్యాంకు చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు చెప్పారు. బుదవారము స్థానిక వాసవీ కళ్యాణ మండపములో కోవెలకుంట్ల కో అపరేటివ్ బ్యాంకు 59వ మహా సభ చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు అద్యక్షతన నిర్వహించారు. ఈ మహా సభకు బ్యాంకు సంబందించిన 500 మందిసభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి సభ్యుడి ప్రశ్నలకు సందేమాలకు జవాబు చెప్పారు. అనంతరము బ్యాంకు సెక్రటరీ విక్రమ్ అద్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భముగా చైర్మన్ సముదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మీఅందరి కృషి ప్రోత్సాహము సహకారముతో మన బ్యాంకు జాతీమయబ్యాంకులకు దీటుగా అన్ని రంగాల్లో ముందున్నదని చెప్పారు. ముఖ్యంగా జాతీయ బ్యాంకులకు ధీటుగా డిజిటల్ సేవలు అందిస్తున్నదని చెప్పారు. అలాగే బ్యాంకు సభ్యుల షేరుదనం మొత్తంపై 15శాతము డివిడెండ్ ఇస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. దీనితో 500మంది సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లె గోపాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు సిఈఓ కృష్ణమూర్తి, మరియు బ్యాంకు సిబ్బంది పిల్గొన్నారు.

గ్రామాలపై నిఘా నిరంతము పెట్టండి

కోవెలకుంట్ల,జులై 22,ప్రభాతవార్త :

గ్రామాలను ప్రశాంతము ఉంచడానికి నిరంతము నిఘాఉంచాలనిడియస్‌పి శ్రీనివాసరావు అదేశించారు. బుదవారము అళ్లగడ్డ డియస్‌పి శ్రీనివాసరావు రేవనూరు పోలీసు స్టేషన్‌ను అకస్మికంగా తనికీ చేశారు.అక్కడి అయన స్టేసన్‌లో ఉన్న రికార్డులరు అలాగే పరిసరానలు పరిశీలించారు. అనంతరము సిబ్బంది సంక్షమే గురించి వాకబు చేశారు. అటు తర్వాత అయన సిఐ హనుమంతునాయక్‌తో కలిసి స్టేషన్ పరదిలో మొక్కలు నాటారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రస్తుతము గ్రామాలు పచ్చదనము, ప్రశాంతము ఉన్న కూడా మనము నిరంతరము గ్రామాలనపై నిఘా పెట్టాలని చెప్పారు. దానికి ప్రతి పోలీసు కట్టుడి ఉండాలని చెప్పారు.

కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం

– వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి

– కార్యకర్తల కుటుంబాలకు రూ.20 వేలు అందజేత

మంత్రాలయం, జూలై 22, ప్రభాతవార్త; మండలంలో మృతిచెందిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలకలడోణ, వి.తిమ్మాపురం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన కార్యకర్తలు వెంకటేష్, హుసేన్ కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. వీరి వెంట విశ్వనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, హనుమప్ప, వీరశేఖర్‌రెడ్డి, రాఘన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సర్వమతాల సారంశం ఒక్కటే

: మనుషుల మనసత్వాలను బట్టి దేవుడు వివిద రూపాల్లో

: చాబోలి మశీదుకు రూ 150000 వితరణ

నంద్యాల, జులై 22,ప్రభాతవార్తప్రతినిధి : ఈ కలియుగములో సర్వమతాతాల సారాంశము అంతా ఒక్కటే మనుషుల మనసత్వాలను బట్టి భగవంతుడు వివిద రూపాల్లో అయా మతాల మనుషులకు దర్శిణ మిస్తున్నాడని నంద్యాల ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ అన్నారు. బుదవారము నంద్యాల జిల్లా చాబోలి గ్రామంలో ఉన్న ఉమ్రే ఫరూక్ మశీదును గోళ్ల రాజేసనసందర్శించారు. ఈ సందర్భముగా మశాదుచ, మత్తువల్లి అరీఫుదీన్ కమిటి సభ్యులు గోళ్ల రాజేస్‌ను ఘనంగా స్వాగతించిరు. నియోజక వర్గంలో పేదలకు కడుపు నిండా అన్నము రోగులకు నెల నెల మందుల, అలాగే రైతులకు రసాయ ఎరువులు, అలాగే అందరి సమస్యలను రాజే పాత్రికేలకు ఉన్న సమస్యలు తీర్చడానికి వారికి రెండు నెలలకు ఒక సారి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా దేవాలయాలు, అలాగే స్వర్గదామం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న గోళ్ల రాజేస్‌ను అల్లాహ్ దీవెనలు మెండుగా ఉండాలని ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు చేసి అయనను అశీర్వదించారు. అనంతరము మశీదు మరమ్మతులకు అక్కడిక్కడే రూ 150000ను మశీదు పెద్దలకు అందించారు. ఈసందర్భముగా గోళ్ల మాట్లాడుతూ సాయం చేసే చేతులకు కులాలు,మతాలు వర్గాలు అవసరము లేదని చెప్పారు. ముఖ్యంగా సర్వమతాల సారాంశము అంతా ఒక్కటే మన మతాల బట్టి దేవుడు వారికి దర్శిణము ఇస్తున్నారని చెప్పారు. మనుషుల మనసత్వము బట్టి దేవుడు వారికి కనిపిస్తాడని చెప్పారు. ఈకార్యక్రమంలో మశీదు పెద్దలు,అయన వ్యక్తిగత పిఅర్ఓ నూరుభాష తదితరులు పాల్గొన్నారు.

డెంగు వ్యతిరేక మాసోత్సవంపై అవగాహన కార్యక్రమం

కర్నూల్ హాస్పిటల్ జూన్ 22 ప్రభాతవార్త :

జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ఎస్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రీజినల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) విద్యార్థులకు డెంగు వ్యతిరేక మాసోత్సవం సంద ర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మలేరియా, డెంగు, చికున్‌గున్యా, కాలా అజార్, ఎల్లో ఫీవర్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై వివరించారు. దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలు లేకుండా చూడడం, కిటికీలు, వాకిళ్లకు మెష్‌లు ఏర్పాటు చేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే "చెక్-క్లీన్-కవర్" విధానాన్ని పాటించడం ద్వారా దోమల వృద్ధిని లార్వా దశలోనే అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, ఎంపీహెచ్ఈఓ, ఫ్యాకల్టీ సభ్యులు, సబ్ యూనిట్ ఆఫీసర్, సీనియర్ హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం రెండో విడత నిధుల విడుదల

: పట్టాభి సీతారాం

కర్నూలు, హాస్పిటల్ జూలై 22, ప్రభాతవార్త : ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ రెండో విడత తల్లికి వందనం పథకం నిధులను విడుదల చేసిందని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభి సీతారాం తెలిపారు. కర్నూలులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరానికి 67.47 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.10,130.78 కోట్లను 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈసారి పారిశుద్ధ్య కార్మికులు, అంగన్‌వాడీ కార్మికుల పిల్లలను కూడా పథకంలో చేర్చడం ద్వారా వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగరాజు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

– టీడీపీ సీనియర్ నాయకుడు కామినహాల్ రమేష్

– విద్యార్థులకు రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేత

హాలహర్వి, జూలై 22, ప్రభాతవార్త; పిల్లలకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని టీడీపీ సీనియర్ నాయకుడు కామినహాల్ రమేష్ అన్నారు. బంగారు కుటుంబం పథకానికి ఎంపికైన కుటుంబాల నిరుపేద విద్యార్థులకు టీడీపీ సీనియర్ నాయకుడు కామినహాల్ రమేష్ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్థిక సహాయం చేశారు. కామినహాల్ గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి జీవన్‌కు రూ.20 వేలు, అలాగే కొక్కరచేడు గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని అమృతకు రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేసి మంచి మనస్సును చాటుకున్నారు. ఈ సందర్భంగా కామినహాల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుల అవసరాల నిమిత్తం విద్యార్థులకు తన సొంత నిధులతో ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరలక్ష్మీ, టీడీపీ నాయకులు కృష్ణమనాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లను అరెస్టు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం

డోన్ జూలై 22 ప్రభాతవార్త :

విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లను అరెస్టు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని డిసిసి అధ్యక్షులు గార్లపాటి మద్దిలేటి స్వామి ఆరోపించారు బుధవారం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయలేని ప్రభుత్వాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు అదేవిధంగా ప్రధానమంత్రి కేంద్ర హోం శాఖ మంత్రి వారు నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు దేశంలోని లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న విద్యా సంబంధిత సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చేపట్టిన నిరసన సందర్భంగా లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్ట్ చేయడానికి ఖండిస్తున్నామని అన్నారు ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కుని పేర్కొన్నారు అలాంటి నిరసనలను అణిచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గోపీనాథ్ డోన్ మండల అధ్యక్షులు పటాన్ మహమ్మద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు హనుమాన్ మైనార్టీ అధ్యక్షులు రహీం నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

సర్ సర్వే పకడ్బందీగా చేయాలి

– ఎంపీడీఓ వరలక్ష్మీ

హాలహర్వి, జూలై 22, ప్రభాతవార్త; సర్ ఓటర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ బీఎల్‌వోలను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన హాలహర్వి సచివాలయంలో పోలింగ్ బూత్‌ల వారీగా సర్ సర్వే ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ సర్వే ఈనెల 24వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని ఆమె తెలిపారు. బీఎల్‌వోలు ఓటర్ జాబితాలో పేర్లు ఫోటో మార్పులు చేర్పులు సక్రమంగా చూసుకుని ఓటరు జాబితాను పొందుపరచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాను పరిశీలించి చిరునామా, ఆధార్ కార్డు వివరాలు కూడా నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారి ఫోటో, ఆధార్‌కార్డు వివరాలు తప్పనిసరిగా తీసుకుని జాబితాలో నమోదు చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉన్న వారు పేర్లను ఇక్కడ ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలని ఆదేశించారు. అలాగే మృతిచెందిన వారి నుంచి గుర్తించి ఓటరు జాబితాలో మృతుల పేర్లను తొలగించాలన్నారు. సర్ సర్వే తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సర్ సర్వే విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, ఓంప్రకాష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

– డీఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

ఆదోనిలీగల్, జూలై 22, ప్రభాతవార్త; నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలని డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఢణాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు డిమాండ్ చేశారు. ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డుపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఢణాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ అత్యంత తీవ్రమైన వైఫల్యమని పేర్కొన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు నిర్వహించిన ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన కార్యక్రమంపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని డీఎస్ఎఫ్ తీవ్రంగా ఖండించింది. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థుల బల ప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

04 page 6_04 page 6.qxd 22-07-2026 PM 10:36 Page 1

కేసీ కెనాల్ సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి

: రూ.32 లక్షలతో కేసీ కెనాల్ అభివృద్ధి పనుల పరిశీలన

: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..

నంద్యాల, జూలై 22 ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల పరిధిలోని కె.సి. కెనాల్ నూనెపల్లె సప్లై ఛానల్ సుందరీకరణ (బ్యూటీఫికేషన్) పనులను ఆగస్టు నెలాఖరు లోపే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మెడికల్ కాలేజీ పరిధిలో రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టిన కె.సి. కెనాల్ నూనెపల్లె సప్లై ఛానల్ సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా కెనాల్ సుందరీకరణ పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని సూచించారు. కెనాల్‌లో పాడైపోయిన లైనింగ్‌ను మరమ్మతు చేయడంతో పాటు ఇన్‌స్పెక్షన్ పాత్‌ను ఏర్పాటు చేసి గ్రావెల్ వేయాలని, కెనాల్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి దంపులు, పొదలు, కలుపు మొక్కలను పూర్తిగా

తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెండర్ నిబంధనల ప్రకారం మూడు నెలల గడువులో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, ఆగస్టు నెలాఖరు లోపే అన్ని పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కెనాల్ సమీపంలో ఉన్న మట్టి దంపులను వెంటనే తొలగించి, గ్రీనరీ అభివృద్ధి పనులు చేపట్టాల నఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. కేసీ సబ్ కెనాల్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ పురోగతి, హాస్టల్ భవనాల సిద్ధత, విద్యా కార్యక్రమాల నిర్వహణ, ల్యాబ్‌ల పనితీరు తదితర అంశాలపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. సురేఖను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఫ్యాకల్టీ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి బోధన, ల్యాబ్ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. మున్సిపల్ నీటి సరఫరా వంటి కొన్ని చిన్న సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కేసు కెనాల్ ఈఈ ప్రతాప్, ఈఈ నిరంజన్ రెడ్డి, వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.హెచ్. రమ్యా రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది కలెక్టర్ వెంట వున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలి

నందికొట్కూరు,జూలై 22,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైన ఉందని నియోజకవర్గం ఎమ్మేల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుదవారం అల్లూరులో జరిగిన మండల స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతు నియోజకవర్గంలోని కొత్తపల్లి నుండి నందికొట్కూరు వరకు అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయించామని, విధ్యుత్ శాఖను ఆర్‌డిఎస్ కింద అన్ని గ్రామాలలో పరిశీలించి విధ్యులైన్ తీగలు కిందికి వేలాడకుండా స్థంభాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో ఒక ఇంటిలో ఎంత మంది చదువుతున్న అందరికి తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమచేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన నష్టాలను కూటమి ప్రభుత్వం

అనుభవం కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం కష్టపడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్నాడని, వైసిపి నాయకులు విమర్శలే పనిగా పెట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శంచారు. కావున కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్ళాలని, రానున్న స్తానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలలో ప్రతి నాయకుడు, కార్యకర్త, పార్టీలో వివిధ పదవులలో ఉన్న వారు పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, సింగిల్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన వైఎస్సార్సీపీ నాయకులు

హాలహర్వి, జూలై 22, ప్రభాతవార్త; వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బాపురం వైఎస్సార్సీపీ నాయకులు మంగళవారం విజయవాడలో కలిశారు. బాపురం వైఎస్సార్సీపీ నాయకులు చెన్నప్ప, నాయకులు సుగనగౌడ్, బసవరాజుగౌడ్‌లు విజయవాడ తాడేపల్లి గూడెంలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమకు సూచించినట్లు వారు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్సార్సీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అత్యధిక సీట్లతో వైఎస్సార్సీపీ గెలవడం ఖాయమని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్తూరు నాగేంద్ర, బసవ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

: రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు..

నంద్యాల జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల నియోజకవర్గస్థాయి క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు మరియు పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే చారిత్రాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. ఈ అద్భుతమైన విజయాలను మరియు ప్రజా ప్రయోజనాలను ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం సాధించిన ప్రధాన సంక్షేమ విజయాలు: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు వృద్ధులు, చేతివృత్తులు, దివ్యాంగులకు , బెడ్ రెస్ట్ వారికి నెలవారీ పింఛన్లను రూ.4,000, రూ.6,000, రూ.10,000 మరియు రూ.15,000 వరకు పెంచి లబ్ధిదారులకు కొండంత అండగా నిలిచిందన్నారు అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు ఏటా రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయ రంగాన్ని రైతును ఆదుకున్నామని తెలిపారు .తల్లికి వందనం ఇంట్లో ఉన్న ప్రతి

విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తూ చదువులకు భరోసా కల్పించామన్నారు. అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం రూ.5 లకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు . దీపం2 పథకం ప్రతి ఇల్లాలు ముఖంలో ఆనందం కోసం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని విజయవంతంగా చేపట్టామని తెలిపారు. పేదలకు గృహవసతి అర్హులైన పేద ప్రజల కోసం 5 లక్షల ఇళ్లు మంజూరు చేసి పంపిణీకి సిద్ధం చేశామని మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఉపాధి మరియు ఉద్యోగ విప్లవం మెగా డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అలాగే 6,000 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. వివిధ వర్గాల సంక్షేమం గీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపు, వడ్డెర్లకు మైనింగ్ లీజులు, మత్స్యకారులకు ఏటా రూ.20,000 సాయం, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 మరియు చేనేతపవర్ లూమ్స్ కు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారురాయలసీమ ప్రగతి మోలిక వసతుల కల్పన:రాయలసీమను రత్నాలసీమగా మార్చేందుకు రూ.12,484 కోట్లతో శరవేగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మరియు హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్, అనంతపురంలో భారీ ఎనర్జీ ప్రాజెక్టులు, నంద్యాల జిల్లాలో సోలార్ మరియు విండ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్మిస్తూ, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్, నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, నంద్యాల నియోజకవర్గ ముఖ్య నేతలు, వివిధ విభాగాల అధ్యక్షులు, క్లస్టర్ మరియు బూత్ ఇన్‌ఛార్జ్ లు, మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో 396 రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల దీక్షకు కాటసాని మద్దతు

కర్నూలు అర్బన్ జూలై 22 ప్రభాతవార్త : కర్నూలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం చేపట్టిన జీవో నెం. 396 రద్దు డిమాండ్‌తో కొనసాగుతున్న మూడో రోజు రిలే దీక్షకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మద్దతు తెలిపారు. జీవో 396 వల్ల వేలాది మంది దస్తావేజు లేఖరుల జీవనోపాధి దెబ్బతింటుందని, ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖరుల న్యాయమైన డిమాండ్ల సాధనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

కర్నూలు అర్బన్ జూలై 22 ప్రభాతవార్త : కర్నూలు హెడ్ పోస్టాఫీస్ ఎదుట లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు క్రాంతి నాయుడు బోయ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ సమన్వయకర్త అనంతరత్నం మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసుల దమనకాండను, అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అరెస్టులను ఉపసంహరించుకోవాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ వి. సాంబశివుడు, మండల అధ్యక్షురాలు బొగ్గుల హైమావతి, మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, కాంగ్రెస్ నాయకులు మాలిక్ భాషా, నరేంద్ర, సురేష్, మల్లికార్జున, సలోమి పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై ప్రశ్నించిన విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషం

: ఏఐఎస్ఎఫ్‌కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

: ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ పల్లెలో రాస్తారోకో

బనగానపల్లె, జూలై 22 ప్రభాత వార్త: నీట్ (వినినిగి) పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీపై న్యాయమైన విచారణ, పారదర్శకమైన పరీక్షా విధానం, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత అమానుషమైన చర్య అని ఆయన ఖండించారు. బనగానపల్లె పట్టణంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. తమ భవిష్యత్తు కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల గొంతును పోలీసు నిర్బంధాలతో అణచివేయాలని ప్రయత్నిస్తే ఏఐఎస్ఎఫ్ సహించబోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షుడు నవీన్, నాయకులు మధు, ఫణీంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్ సేవా కేంద్రాలను వెంటనే రద్దు చేయాలి

: బీసీ రాజారెడ్డికి వినతిపత్రం అందజేసిన డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు

బనగానపల్లె, జూలై 22 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రిజిస్టర్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బనగానపల్లె, ఆవుకు, కోవెలకుంట్ల ప్రాంతాలకు చెందిన డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు బుధవారం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణభారతి అధ్యక్షుడు బీసీ రాజారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో రిజిస్టర్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.396ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయానికి నిరసనగా రాష్ట్రంలోని ఆయా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు రెండు రోజులుగా పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్టర్ సేవా కేంద్రాల ఏర్పాటు వల్ల ప్రజల ఆస్తుల భద్రతపై అనుమానాలు



తలెత్తే అవకాశం ఉందని, ఎన్నో సంవత్సరాలుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఉపాధి పొందుతున్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్ల జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 140 ఏళ్ల చరిత్ర కలిగిన డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిజిస్టర్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్ల జీవనోపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు వేముల రామకృష్ణయ్య, బచ్చు మధుసూదనరావు, మల్లేశ్వరుడు, చలమారెడ్డి, విశ్వనాథరావు, ప్రసాదరావు, నగరూరి ప్రసాద్, స్టాంపు వెండర్లు సుబ్బరాయుడు, రఫీ, సుబ్బారావు, నవీదు, సన్నీ, సందీప్, ప్రవీణ్ కుమార్, శ్రీహరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రవలకొండ పావన నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా స్వాతి వేడుకలు

: ప్రత్యేక పూజలు, అభిషేకాలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

బనగానపల్లె, జూలై 22 ప్రభాతవార్త : బనగానపల్లె పట్టణ శివారులోని రవలకొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానంలో బుధవారం స్వాతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణకర్త, ధర్మకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి తులసీదళాలతో అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకు పూజ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రొద్దుటూరు నుంచి దేవస్థానం ట్రెజరర్ జి. రమణమ్మ, బద్వేల్‌కు చెందిన కన్నయ్య, వెంకటలక్ష్మి, కడపకు చెందిన శంకర్, హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్వర్లు,

బనగానపల్లెకు చెందిన వెంకటసుబ్బయ్య, లక్ష్మీదేవి, కృష్ణయ్య, నంద్యాలకు చెందిన అశోక్ కుమార్ తదితర భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారని తెలిపారు. అలాగే దేవస్థానంలోని నవ నరసింహులు, నవగ్రహాలు, బ్రహ్మాంగారి విగ్రహం, శ్రీకృష్ణుడు పుట్టు శిల, నాగదేవతలు, స్వయంభూ విఘ్నేశ్వరుడు, శివలింగాన్ని దర్శించుకుని భక్తులు ఆశీస్సులు పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలిశెట్టి పావన నరసింహమూర్తి మాట్లాడుతూ, "మాతృదేవో భవ" అనే భారతీయ సంస్కృతి సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. తల్లి ప్రత్యక్ష దైవమని, అందుకే పెద్దలు "తల్లి, తండ్రి, గురువు, దైవం" అనే క్రమాన్ని పేర్కొన్నారని, తల్లిని మించిన దైవం లేదని చెప్పారు. తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

5 లక్షల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు తరలింపు

డోన్ జూలై 22 ప్రభాతవార్త గురు పౌర్ణమిని పురస్కరించుకొని షిరిడిలో జరిగే మహా అన్నదాన కార్యక్రమానికి బుధవారం డోన్ పట్టణము నుండి సుమారు 5 లక్షల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను షిరిడి కి తరలించినట్లు బాబా భక్తులు తెలిపారు వివరాలకు వెళితే డోన్ పట్టణం మండలంలోని గ్రామాల్లోని ప్రజలు కలిసి ఐకమత్యంతో ప్రతి సంవత్సరం షిరిడి కి నిత్యవసర సరుకులు పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు అదేవిధంగా ప్రతి సంవత్సరం సాయిబాబా కి భక్తులు నిత్యవసర సరుకులు ఇవ్వడంలో ముందుకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు షిరిడి సాయి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కలగాలని కోరుతూ సందు నాగరాజ్ సర్వేశ్వర గౌడ్ లోకేశ్వర్ గౌడు బొబ్బల శివరామిరెడ్డి బి బలరాముడు ఎద్దుపెంట రంగయ్య గౌడు రమేష్ నారాయణ సర్వోత్తమ్ రెడ్డి సప్లయర్ శివ పుల్లయ్య గౌడ్ రామాంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలతో మమేకమే.. నా రాజకీయ ప్రయాణం : ఎర్రకోట రాజీవ్ రెడ్డి

ఎమ్మిగనూరు టౌన్,జూలై 22,ప్రభాతవార్త: నమస్తే ఎమ్మిగనూరు - ప్రజా సమస్యపై పోరుబాట కార్యక్రమం నాలుగో రోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి బుధవారం పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెరుబజార్ 2వ వార్డులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సిరిసాల రాము ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆతిథ్యం స్వీకరించారు. పార్టీ బలోపేతానికి సిరిసాల రాము అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో, నాయకులతో, కార్యకర్తలతో నిత్యం మమేకమవుతూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే తన రాజకీయ ప్రయాణానికి బలమని

అన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అందరినీ కలుపుకుని ముందుకు సాగే రాజకీయ సంస్కృతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టిగా పనిచేస్తామని రాజీవ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచని వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ రియాజ్ అహ్మద్, మాజీ స్టోర్స్ డైరెక్టర్ షబ్బీర్ అహ్మద్, పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.